# కామరాజు కల్యాణం ::

రచన :
శ్రీ నందివాడ కామేశ్వరరావు

కామరాజు పంతులు స్కూల్ ఫైనల్ క్లాసులో మూడు దండయాత్రలు ముగించి నాలుగో యాత్రలో ప్రవేశించేడు. అఖరికి అందులోకూడా అపజయమే సంభవించింది.

'ఊ...! యిక వీడికి చదువు అచ్చేదేమిటి? పాతికేళ్ళువచ్చినా మెట్రిక్లేషన్ ప్యాసుకాకపోతే మరి వీడి జీవితంలో యింకెప్పుడు ప్యాసవుతాడు? బెండకాయ ముదిరినా బ్రహ్మచారి ముదిరినా పనికిరావు, అన్నారు. బెండకాయ ముదిరితే అవతలపారేస్తాం. బ్రహ్మచారిని పారేయలేంకదా! యేం చేయడం?...యిక వీడి చదువుకు స్వస్తిచెప్పి యేదైనా సంబంధంచూచి పెళ్ళంటూ చేసేస్తే, యేదో వుద్యోగంచూచుకుని తనూ ఒకయింటివాడినైనాని బ్రతుకుతాడు. యీకాలంలో పిల్లకి వేగరంగా పెళ్ళిళ్లు చేయకపోతే మతులు చెడిపోతున్నాయిట కూడాను.' అని యేదో ఆలోచించుకుంటున్నాడు పాపం తండ్రి.

ఆరోజు రాత్రి భోజనాలు అయేక కొడుకును ఆప్యాయంగా పిలిచేడు పేరయ్యశాస్త్రి. కొడుకుతో పాటు తల్లి వెంకటరత్నంకూడావచ్చి మొగుడు మంచం మీద కాళ్లదాడు దిక్కున కూర్చుంది.

యేరా! కాముడు? యీ నాలుగేళ్లకి నాలుగువందల రూపాయిలు తగలేసాము నీ చదువుకి. నీ మార్కుల పుస్తకంలో ఒక్కసబ్జెక్టులోనైనా నాలుగు తరువాత సున్నావచ్చిన పాపానపోలేదు. అంత మొద్దువాడివి అయితే యెలా బ్రతుకుతావురా? నీకంటె చిన్నవాళ్లు యిట్టే ప్యాసయిపోతున్నారు. పాఠాలు కంఠస్తా రాకపోతే నాలుగుముక్కలు కాపీకొట్టి రాయడమేనా తెలీదా?

'చాల్లెండి. పిల్లలకి దొంగబుద్ధులుకూడా మప్పుతున్నారు.' దొంగబుద్ధులు కావే గడుసుతనం. మన పక్కింటి నాయుడుగారి అబ్బాయి కాపీలుకొట్టేకదా ప్యాసయేడు. యీకాలంలో కాపీకొట్టడంకూడా ఒక విద్యయే అనుకో!

'యింతకీ మనవాడి సంగతియేం ఆలోచించేరు?' యేమంది. చదువుమాన్పించి కల్యాణం చెయ్యాలి.

'అవునండీ! నామనసులో వుద్దేశంకూడా అదే. పాతికేళ్లువచ్చినా చదువేమిటి? చక్కగా మా తమ్ముడి కూతురువుంది. మనవాడు ఫస్టుఫారం ద్వితీయ సంవత్సరంలో వున్నప్పుడే మాతమ్ముడు కామరాజుకి కామాక్షికి తప్పకుండా వివాహం చెయ్యాలన్నాడు.' అంది వెంకటరత్నం వెనకనున్న పైయటకొంగు గుండెలమీద కప్పుకుంటూ.

చాల్లెద్దూ. మా పెద్దసంబంధం తెచ్చుకొచ్చావు? అంత మొద్దుపిల్లకి మనవాడిని యిస్తామా? యీవూర్లోనే ఒక సంబంధంవుంది. చదువుకున్న పిల్ల. మంచి సంస్కారం కలది. నిన్ననే వాళ్లనాన్న నాకు కనిపించి మన పిల్లడికి తప్పకుండా యిస్తానని మాటయిచ్చేడు. అన్నాడు పేరయ్య.

యీ రోజుల్లోపై సంబంధాలు చేసుకుని భరించలేమండి మీకు తెలీదు. యెన్ని కుటుంబాలు తాళుతెంచుకు పోయినాయో మీకు తెలుసా? నిన్నను వెంకమ్మకోసెలలో రత్తమ్మ నాలుగు కుటుంబాల విషయం యేకధాటిగా వుపన్యసిస్తూవుంటే నాకు కళ్లంటనీళ్లు కారేయంటే నమ్మండి. ఆనాలుగు కొత్తగా పెళ్ళిళ్లు అయినా వేనట.

అయితే యెవరో లేచిపోయేరని అందరూ లేచిపోతారటే అన్నాడు పేరయ్య చుట్టముట్టిస్తూ.

యీ మాటలన్నీ యెందుకండీ. రేపు మా తమ్ముడు కోర్టుపనిమీద వస్తూవున్నాడుట. వాడువచ్చేక అన్ని సంగతులు మాట్లాడుకోవచ్చు.

సరేలే అయితే. యేదోచూద్దాం. యింక నీవుపోయి పడుకో.

అమ్మా! నేనువెళ్లి పడుకుంటానే అన్నాడు కామరాజు అదోలాగ ముఖంపెట్టి. (చిన్న సిగ్గు)

తెల్లవారింది రాయపూర్ ప్యాసెంజరు వచ్చింది. వీధి అరుగుమీద పళ్లుతోముకుంటూవున్న కామరాజు నోట్లో పెట్టుకున్న పుల్ల తుప్పున వుమ్మేసి వచ్చీపోయే రిక్షాలు తేరిచారి చూస్తున్నాడు. తన మేనమామవస్తాడేమోనని. ఆఆ! అక్కడే. ఆకొళాయి పక్కయిల్లే అంటున్నాడు రిక్షాలోనుండి ఒక పెద్దమనిషి.

అమ్మా! మామయ్యో! అంటూ ఒక్క కేక వేసి యింట్లోకి పరుగెత్తేడు. కామరాజు.

వచ్చేడు రా మావయ్య అంటూ పెరట్లో చల్లుతూ వున్న పేడనీళ్ళు అట్టే వదిలేసి కొంగు నెంలని దోపుకుంటూ గబగబా వీధి గుమ్మంలోనికి వస్తూంది వెంకటరత్నం తమ్ముడికి స్వాగతం యివ్వాలని.

యేం అక్కయా! కులాసాగా వున్నావా? బావ యేడీ? అంటూ చేతిలోవున్న సంచీ కామరాజు కందిబ్బగదిలో ప్రవేశించేడు నరశింహారావు.

'నరశింహారావు పంతులు పూర్వం కొంత కలిగివున్నవాడే, అయితే యిప్పుడుకూడా పిసరో పిస్పోవుందనుకోండి. యీ మధ్యను పిల్లకి సుస్తీచెయ్యడం, అయిదేళ్ళతరువాత భార్యా మళ్ళా ప్రసవించడం వీటితో కొంత డబ్బు కర్చు అయిపోయింది. వున్న భూములు రెండు రైతులు హస్తగతం చేసుకున్నారు. అవీ యిప్పుడు దావాలకింద నడుస్తున్నాయి. కాదు పోదూ అంటే ఒక పెంకుటిల్లు వుంది. దానిమీద ఓ నలభై రూపాయిలు అద్దె లొస్తాయి. రెండోది తన మేష్టరుగిరి వుద్యోగం వుండనే వుంది. యేదో అలాగే సంసారం నడిపించుకు వస్తున్నాడు పాపం.!

అక్కయ్యా! బావ యెప్పుడూ జబ్బు మనిషలాగ పడుకొని వుంటాడేం? అన్నాడు నరశింహం.

ఆ! యెవరన్నా యింటికి వస్తే మీ బావకి జలుబు చేస్తుంది లేరా!

'అవును మరి, వయసు మీరుతోందా మరి.?

అవును లేరా, కార్యాలు కథలు అంటే కడుపు నొప్పి వస్తుంది మీ బావగారికి, నా మేనకోడలు కామాక్షిని కామరాజు కిచ్చి పెళ్ళి చేదామంటే మూలుగుతూ అలాగా పడుకున్నారు. అంతే, ఒంట్లో మరేమి జబ్బు లేదు. అంది రత్నం మూతి బారెడు చేసుకుంటూ.

ఓహో! అదా! నేనుకూడా ఆ పనిమీదనే వచ్చానక్కయ్యా! నేను బావతో అన్ని సంగతులు మాట్లాడుతాను. నీవుపోయి ఇంట్లో పనిచూచుకో.

సరేలే, నాయిష్టం మీ బావగారి యిష్టంనూ; అంటూ వంటింట్లోకి పోయింది రత్నం.

యేంబావా? ఒంట్లో యెలాగుంది? అని ప్రశ్నించేడు నరసింహారావు.

ఓహో! యెప్పుడు వచ్చేవోయి? నేను నిన్ను చూడనేలేదు. రారా కూర్చో అంటూ యేమీ యెరగనట్టు బావమరిదిని ఆహ్వానించేడు పేరయ్య.

'యేమిటి సంగతులు బావా? నీకు జలుబు చేసిందిట'! అవునోయి. నిన్న రాత్రి చేసింది పెద్ద జలుబు. తినేస్తోంది అనుకో. ముక్కంటా కళ్ళంటా ఒకటే నీళ్ళు, అందుకే మంచంమీదనుంచి లేవలేకపోయినాను. కాలం మారుతోంది కదూ! ఋతువులు మారుతూవున్న కొద్దీ రోగాలు కూడా వస్తూవుంటాయి.

రోగాల మాటకేంగాని యీ సంవత్సరమేనా కామరాజుకి పెళ్ళి చేస్తావా బావా?

చెయ్యాలనే వుందోయి. సంబంధం కుదిరితే తప్పకుండా చేస్తాను.

సంబంధాలకి యెక్కడికో పోవడం దేనికి బావా? నా కూతురువుందిగా, కామాక్షి పుట్టగానే కామరాజు పెళ్లాం అనుకున్నాం. దానికి కూడా వాడంటే యెంతో ప్రేమ. యెప్పుడూ వాడి పేరే తలంచుకుంటూ వుంటుంది. యీ వైశాఖ మాసంలో తప్పదు బావా? నీవు యేమంటే అను. మేనరిక్యం పోగొట్టుకుందికి వీల్లేదు. బాగా ఆలోచించుకో అన్నాడు నరశింహం సీరియస్ గా.

సరే అయితే, నేనొక సంబంధానికి మాట యిచ్చేను. ఆలోచించుకుని యే భోగట్టా చెప్తానులే అన్నాడు పేరయ్య శాస్త్రి, అయితే నీయిష్టం. నీవు యెన్ని సంబంధాలు చూచినా, యీ సంబంధం మాత్రం తప్పదు. అంటూ బావ మంచమీదనుంచి లేచి అక్క దగ్గరికు పోయేడు శింహం.


కథాంజలి

| | |
|---|---|
| విడిప్రతి | 0–4–0 |
| సం॥ చందా | 4–0–0 |

(ప్రత్యేక సంచికలతోసహా)

అన్ని హిగ్గిన్ బాదమ్స్ బుక్ స్టాల్స్ లోనూ దొరకును.

పేరయ్య పంతులు మంచంమీద పడుకున్నాడే గాని నిద్రపట్టడంలేదు. 'యేవో ఆలోచనలు బుర్రలో రేకెత్తుతున్నాయి.

'అవును మరి తన కొడుకు మాత్రం యెక్కువ విద్యాధికుడా!...... వెంకటరత్నం చెప్పినట్టు పై పిల్లల్ని చేసుకుంటే వాళ్ళతో రాటుకి పోటుకి భరించవద్దూ. అందులోనూ మొగాడి అనువు కనిపెట్టి మరీ ఆట్లాడిస్తారు. యింట్లో పిల్ల అయితే చచ్చినట్లు బదిగి వుంటుంది. అందులోను వాళ్ళ మేనమామ కూతురు. పిల్ల అందంగా వుండదూ అంటే దానికి మనమేం చేస్తాము. అందాన్ని కొరుక్కు తినేయరు కదా! కామరాజు మాత్రం మన్మధుడా? కామాక్షికి కొంచెం పళ్ళు పెద్దవి మూతి వెడల్పు అయినంత మాత్రాన అందానికి యేమీలోటు లేదే! ముఖంకల కల్లాడుతూ లక్షణంగా వుంటుంది. పిల్ల యోగ్యతలు చూడాలి గాని పై మెరుగులు మనకెందుకు?' అని ఆలోచించుకుంటూ ఆరిపోయిన చుట్టమళ్లా ముట్టించి పడక కుర్చీలో నడుము వాల్చేడు పేరయ్య.

ఇంతల్లోనే కాఫీ గ్లాసు చేత్తో పట్టుకుని, 'యింతకీ మాతమ్ముడికి యేమాట యిచ్చేరో చెబుదురూ, అంటూ గ్లాసు చేతి కందిచ్చింది వెంకట రత్నం.

మరి నీ పోరు పడలేక మీతమ్ముడి కూతుర్ని చేసుకోడానికే నిశ్చయించేను అన్నాడు పేరయ్య చుట్ట చప్పరిస్తూ కాఫీగ్లాసు చేత్తో పట్టుకొని.

అబ్బా! యెన్నాళ్లకి మీ నోటంట యీ మాట విన్నానండీ, మాతమ్ముడు వీధిలోంచి రాగానే యీ సుభవార్త చెప్పి మూహూర్తం పెట్టించమంటాను.

యీ మన్మథ సంవత్సరంలోనే రతీ మన్మథుల్లాగ కామాక్షీ కామరాజుల వివాహం జరిగిపోవాలి అంటూ మురిసిపోయింది రత్నం.


## చేతిపనుల వర్తక రహస్య బోధిని

50 రూపాయలనుంచి 500 రూపాయల వరకు నెలకు సంపాదించవచ్చును. ఇందు సబ్బు దినుసులు, సెంట్లు, అత్తరు, హేరాయిల్స్, పప్పరమెంటు, వార్నిస్, వర్ణములు, పన్నీరు, షర్బత్తు, ఊదువత్తులు, కర్పూరం, సిరా దినుసులు, గిల్టుయిచ్చే విధము, ఫోటో ఎత్తువిధము, బాణసంచా, మందులు సులభముగా తయారుచేయుపద్ధతులతో 100 పేజీలుగల పెద్ద పుస్తకము వెల రు. 1–8–0, పోస్టు ఖర్చు 10 అణాలు.

## కుట్టుపని స్వబోధిని

కోట్లు, ట్రౌజర్లు, షర్టులు, జాకెట్లు కత్తిరించి కుట్టుకొనే పద్ధతులు డ్రాయింగులతోగలదు. స్త్రీలు, పురుషులు, బాలికలు ఈ గ్రంధము చూచి సులభముగా నభ్యసించతగినది. ప్రతి దర్జీవారికిని ముఖ్యాగా చేతిలో వుండవలసిన పుస్తకము. 82 పేజీలు, 40 కొలతలుగల పటములుగల పెద్ద పుస్తకము వెల రు. 1–0–0. పోస్టుఖర్చులు రు. 0–8–0.

## వినోదం బుక్ డిపో,

32, కృష్ణప్పనాయక్ టాంకు వీధి, మదరాసు—1.